06ATP27_06ATP27.qxd 06-03-2023 PM 10:42 Page 1



## 9 నుండి వై.రాంపురంలో శ్రీ ఎర్రితాతస్వామి బ్రహ్మోత్సవాలు

**-10న సాయంత్రం స్వామి బ్రహ్మ రథోత్సవం, 11 పరుష**


శ్రీ ఎర్రితాతస్వామి ఆలయం

ఉరవకొండ, మార్చి 6 ప్రభాతవార్త : మండల పరిధి లోని వై.రాంపురం గ్రామంలో వెలసిన శ్రీ ఎర్రితాతస్వామి బ్రహ్మోత్స వాలు స్వస్తిశ్రీ శుభకృత్‌నామ సంవత్సరం పాల్గుణ మాసం బహుళ విదియ ఈనెల 9వ తేదీ గురువారం నుండి బహుళ చతుర్థి శనివారం వరకు జరుగుతాయని ఆలయ ధర్మకర్త పయ్యావుల శ్రీనివాసులు, గ్రామ ప్రజలు తెలిపారు. 9న ఉదయం 7 గంటలకు మహాగణపతి పూజ, శ్రీ ఎర్రితాతస్వామి వారి మూలవిరాట్ మహన్యా రుద్రాభిషేకం, బిల్వార్చన, విభూతి, మహామంగళహారతి, అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 7 గంటల నుండి వేద పండితులచే ప్రధాన దేవత పూజ, నవగ్రహపూజ, గణపతి, రుద్ర హోమాలు, పూర్ణాహుతి, మహామంగళహారతి, అన్నదానం జరుగనుంది. 10వ తేదీన శుక్రవారం సూర్యోదయ పూర్వ బ్రహ్మీముహుర్తంలో 5 గంటలకు బసవ ఉత్సవం, కళశపూజ, బలిదానం, మహామంగళహారతి, అన్నదానం జరుగనుంది. సాయంత్రం 5 గంటలకు శ్రీ ఎర్రితాతస్వామి మహారథోత్సవం, రాత్రి 9 గంటల నుండి భజన కార్యక్రమాలు జరుగనున్నాయి. 11న శనివారం సుప్రభాతసేవ, పునఃపూజా కార్యక్రమాలు, పరుష, మహాప్రసాదం కార్యక్రమాలు కొనసాగనున్నాయి. కాగా పయ్యావుల శ్రీనివాసులు, పయ్యావుల కేశవ్, గ్రామ ప్రజలు, భక్తుల విరాళాలు 50 లక్షల రూపాయల వ్యయంతో తయారు చేసిన నూతన రథం తుది మెరుగులు దిద్దుకొంటోంది.

## ఆరవరోజుకు చేరుకున్న మహిళా వారోత్సవాలు


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు జగదీష్

రొద్దం, మార్చి 6 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సోమవారం వైద్యులు జగదీష్ వారోత్సవాలను ఉద్దేశించి మహిళల పట్ల గౌవరం చట్టాలపై అవగాహన కల్పించారు. బేటి బచావో.. ఆడపిల్లల చదువు. చట్ట వ్యతిరేఖ లింగానిర్ధారణ పరీక్షలు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలు గురించి మహిళలకు అవగాహన కల్పించారు. అలాగే గర్భం దాల్చిన మహిళలలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహార పదార్థాలు తీసుకోవడం వంటి ఆరోగ్య సూత్రాలను తెలియజేశారు. అనంతరం అనారోగ్యానికి గురైన మహిళలకు, గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భవతులు ఆరోగ్యంగా రక్తహీనత లేకుండా బలంగా ఉండాలంటే ఐరన్ మాత్రలు తప్పని సరిగా వాడాలని తెలియజేశారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

**- హెడ్ కానిస్టేబుల్ నాగరాజు**


మాట్లాడుతున్న హెడ్ కానిస్టేబుల్ నాగరాజు

రొద్దం, మార్చి 6 ప్రభాతవార్త : మండలంలోని సానిపల్లి గ్రామంలో ఎంపియూపి స్కూల్ నందు రొద్దం పోలీస్ట్షన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, శివలు విద్యార్థులకు చదువులతోపాటు తల్లిదండ్రులు, సమాజం, ఉపాధ్యాయులైన గురువులను గౌరవించి మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, పాఠాలు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు. చెడు వ్యసనాలకు బాసిన కాకుండా ఉండాలని.. చెడు మార్గంలో వెళ్లకుండా విద్యపై దృష్టి సారిస్తే మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని విదార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పరమేష్, విద్యాకమిటి చైర్మన్ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌గౌడ్, ఉపాధ్యాయులు పోతులయ్య, నారాయణస్వామి, కృష్ణానాయక్, జయమ్మ, సత్యమయ్య, మోహన్‌రెడ్డి, నరేష్‌కుమార్, వరలక్ష్మి, విద్యార్థులు, పాల్గొన్నారు. ఉపాధ్యాయులు గౌడ్ మాట్లాడారు. కరువు సీమలో చదువు అనే సంపదను సాధిస్తే అన్ని సంపదలు కలిసి వస్తాయని తెలియజేశారు.

## వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓటు వేసి గెలిపించండి


ఎన్నికల ప్రచార దృశ్యం

అమరాపురం, మార్చి 6 ప్రభాత వార్త : మండలంలోని బసవన్న పల్లి ఉన్నత పాఠశాల, ఆర్ఎంసి పాఠశాల, ఆలుదపల్లి సచివాయం, మోడల్ స్కూల్, కె.జిబివి పాఠశాలలు సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయల్లో మడకశిర ఎమ్మెల్యే డా. తిప్పేస్వామి వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారంలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు తీసుకోచ్చారని తెలిపారు. భవిష్యత్తులో యువతకు ఉద్యోగస్తులకు మరింత చేయూత అందించడానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. అదే విధంగా అనంతపురం జిల్లా వాసి వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓటు వేసి శాసన మండలిలో ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేయడానికి ఆవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీస్‌యాదవ్, జెడ్పిటిసి స్వారక్క నరసింహామూర్తి, ఎంపిపి ఈరన్న, వైఎస్ ఎంపిపి కృష్ణమూర్తి, రంజీత్‌కుమార్, కుంచిటి కార్పొరేషన్ డైరెక్టర్ రాజేశ్వరీ శంకర్‌రెడ్డి, ప్రసాద్, సీనియర్ నాయకులు త్రిలోక్‌నాథ్, దేవరాజ్, సర్పంచ్ నరసింహప్ప, తిప్పేస్వామి, జితేంద్ర, సదానందగౌడ్, జెకె. మూర్తి, డీలర్ రంగనాథ్, దివాకర్, ఉప్పర్లపల్లి శివన్న పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం టిడిపి శ్రేణుల ప్రచారం

అమరాపురం, మార్చి 6 ప్రభాతవార్త : మండలంలోని తమ్మడేపల్లి, వలస, ఆగ్రహారం సచివాలయాలతోపాటు ఉన్నత పాఠశాలల్లోని పట్టభద్రులై ఓటు హక్కు కలిగిన ఓటర్లను సోమవారం టిడిపి జిల్లా కార్యదర్శి నరసింహామూర్తి, మండల కన్వీనర్ గణేష్, సీనియర్ నాయకులు నాగోనపల్లి మంజునాథ్, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, మాజీ కన్వీనర్ శివరుద్రప్ప, మాజీ సర్పంచ్ ప్రకాష్, బోయసాధికారిత సమితి కార్యదర్శి మంజునాథ్, సర్పంచ్ ధనుంజయ్య ప్రచారం నిర్వహించి టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలపై శాసన మండలిలో గళం వినిపించడానికి టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

## తాగునీటి సమస్యను పరిష్కరించండి

**- తేదేపా వార్డుపై వివక్ష - సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఖాళీ బిందెలతో నిరసన**


నిరసన తెలియజేస్తున్న దృశ్యం


సబ్‌కలెక్టర్ తో మాట్లాడుతున్న కాలనీ వాసులు

పెనుకొండ, మార్చి 6 ప్రభాతవార్త : తీవ్ర తాగునీటి ఎద్దడితో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తక్షణం సమస్యను పరిష్కరించాలంటూ ఇస్లాపురంగ్రామస్తులు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరాములు, 1, 2వ వార్డు కౌన్సిలర్లు గీతా హనుమంతు, శోభన్ సప్తగిరిల ఆధ్వర్యంలో ఇస్లాంపురం ప్రజలు ఖాళీ బిందెలను నెత్తిన పెట్టుకుని కార్యాలయం ముందు బైఠాయించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్తిక్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నెల రోజులుగా గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఈ విషయంపై మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించ లేదన్నారు. నాసిరకం మోటార్లను బిగించడం వల్ల తరచూ మరమ్మత్తులకు గురవుతూన్నయన్నారు. గ్రామంలో తాగునీటి కోసం పొలాల వెంబడి పరిగెత్తాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పండుగలు నీరు లేకపోవంతో విలవిలలాడుతూన్నమని సబ్ కలెక్టర్‌తో వాపోయారు. నీటి ట్యాంకు ఒకటి వచ్చి వారికి అనుకూలమైన చోట పెట్టి ప్రజలకు మీరు అందించకుండా చేస్తున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు ఇక్కడ ఉండడం వల్లే ఈ వార్డుపై అధికారులు చైర్మన్ సీతకన్ను చూపుతున్నారని వారు విమర్శించారు. నీటి సమస్య పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని సబ్ కలెక్టర్ హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.

## ప్రారంభమైన కాటికోటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



బత్తలపల్లి, మార్చి 6 ప్రభాతవార్త : సంజీవపురం గ్రామ సమీపంలో వెలసిన కాటికోటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. సోమవారం వేదపండితులు సుప్రభాత సేవతో స్వామి వారిని మేల్కొలిపి నిత్యకట్ల కైంకర్య సేవలు గావించారు. అనంతరం సుగంధ ద్రవ్యాలతో స్వామి వారిని శుద్ధిచేశారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజలు ఆలయ ధర్మకర్త సుధాకరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే వారు ఎండబారిన పడకుండా సామియానాలు ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాలలో దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు స్థలాలు కేటాయించారు. స్వామి ప్రభను వుంచడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ముష్టూరు గ్రామంలో స్వామి వారిని పెళ్లికొడుకును చేసి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబిరెడ్డి, పాటిల్ ఆనందరెడ్డి, గోవర్ధనరెడ్డి, నరసింహారెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఆలయ అర్చకులుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలుచేశాం


ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలలో పాల్గొన్న వెంకటక్రిష్ణారెడ్డి

బత్తలపల్లి, మార్చి 6 ప్రభాతవార్త : రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రామాణికంగా సంక్షేమపథకాలు అందించారని ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటక్రిష్ణారెడ్డి ప్రజలకు వివరించారు. సోమవారం మండలంలోని పోట్ల మర్రి గ్రామంలో గుడ్‌మార్నింగ్ ధర్మవరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని వీధులన్ని తిరిగి అర్హులు పొందిన పథకాల బుక్‌లెట్‌ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలనను ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు 90 శాతంపైగా హామీలు నెరవేర్చిన ఘణత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. అటువంటి ముఖ్యమంత్రిని మరోసారి గెలిపించుకునేందుకు ప్రజలు సహకరించాలన్నారు. అంతకుముందు గ్రామానికి వచ్చిన ఆయనకు ఘణస్వాగతం పలికారు. అనంతరం ఆయన స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట వైకాపా నాయకులు ఎంపిపి వెంగళరెడ్డి, సచివాలయ కన్వీనరు జయరామిరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా వైఎస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం


ప్రచారం చేస్తున్న దృశ్యం

ఉరవకొండ, మార్చి 6 ప్రభాతవార్త : పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ స్థానాలకు వైసీపీ బలపరుస్తున్న అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రరెడ్డి, రామ చంద్రా రెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు సోమవారం జోరుగా ప్రచారం నిర్వహించారు. పట్టణంతోపాటు రాయంపల్లి, నెరమెట్ల, వ్యాసాపురం, నింబగల్లు, రేణిమాకుపల్లి గ్రామాల్లో పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, సంస్థలతోపాటు ఓటర్ల ఇళ్ల వద్దకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ గడిచిన 4 సంవత్సరాల్లో సీయం వై.ఎస్.జగన్ చేసిన మంచిని చూసి ఓటు వేయాలని కోరారు. పట్టణంలో జరిగిన ప్రచారంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, సర్పంచ్ మీనుగ లలిత, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, నిమ్మల రమణ, అన్వర్, వేమన్న, చిన్నభీమా, కాసుల ఆంజినేయప్రసాద్ పాల్గొనగా గ్రామాల్లో జరిగిన ప్రచారంలో వైస్ ఎంపీపీ బి.నరసింహులు, ఆమిద్యాల పీఏసీఎస్ ఛైర్మెన్ బి.తేజోనాథ్, పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, సర్పంచులు సిద్దప్ప, యోగేంద్రరెడ్డి, ఎంపీటీసీలు ఈశ్వర్, సుధాకర్, నాయకులు ఓబులేసు, ఉలిగప్ప, ప్రభాకర్‌రెడ్డి, ఎర్రిస్వామిరెడ్డి, లింగన్న, జగదీష్, వీరభద్రప్ప, సురేంద్రరెడ్డి, దీపక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 9న వారపుసంత బహిరంగ వేలం

గుడిబండ, మార్చి 6 ప్రభాతవార్త : మండల కేంద్రంలో జరిగే వారపు సంతకు బహిరంగ వేలంనిర్వహిస్తున్నట్లు ఈఓఆర్డి నాగరాజునాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో జరిగే పశువుల సంత, కూరగాయల సంత, షాపింగ్ కాంప్లెక్స్‌లకు సర్పంచు కరుణాకర్‌గౌడ్, పంచాయితీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఈ నెల 9న తేది గురువారం వేలం పాట నిర్వహిస్తున్నామని, పశువుల సంతకు ఐదులక్షలయాభైవేలు, కూరగాయల సంతకు లక్షరూపాయలు, దినసరి బస్టాండ్‌కు యాభై వేలు, షాపింగ్ కాంప్లెక్స్ ఒక్కొక్కటికి ఇరవై వేల రూపాయలు ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొన వచ్చని తెలిపారు. అలాగే వేలం పాటలో పాల్గొనే వారు పంచాయితీకి ఎలాంటి బకాయిలు ఉండరాదని, పంచాయితీ షరతులకు లోబడి వేలం పాట నిర్వహించబడుతుందని కావున అర్హులైన ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనవచ్చని తెలిపారు.

## తేదేపా కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ


ప్రచారం నిర్వహిస్తున్న గుండుమల తిప్పేస్వామి తదితరులు

గుడిబండ, మార్చి 6 ప్రభాతవార్త : మండల పరిధిలోని మైనగానపల్లి గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ కార్యకర్త నాగ రాజు గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి, నాగరాజును పరామర్శించి, త్వరగా కోలుకోవాలని, తెలుగుదేశం పార్టీ మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో శంకరగల్లు నరేంద్రకుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, రాళ్లపల్లి మాజీ సర్పంచు నారాయణస్వామి, మాజీ ఎంపిటిసి నజీర్, మైనగానపల్లి వరప్రసాద్, శివన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించుకోవాలంటే భూమిరెడ్డిని బలపర్చండి


ఓటర్లను అభ్యర్థిస్తున్న రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు

అగళి, మార్చి 6 ప్రభాతవార్త : ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలంటే తెలుగుదేశం పార్టీ తరుపున గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని బలపర్చాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి శ్రీనివాసమూర్తి అన్నారు. అగళి మండలంలోని గ్రాడ్యుయేట్ ఓటర్లను తమ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని వారు ప్రచారం నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలలు, సచివాలయాల వద్దకు వెళ్లి గ్రాడ్యుయేట్ ఓటర్లను తమ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జగన్ ప్రభుత్వం అపద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని ప్రతిరోజు దౌర్జన్యం, దమన కాండ రాష్ట్రంలో జరుగుతోందన్నారు. ఈఅమూల్యమైనఓటు అనే ఆయుధంతో అధ్వానంగా పరిపాలన చేస్తున్న జగన్‌రెడ్డికి హెచ్చరిక పంపాలన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించి మేము ఐక్యంగా ఉన్నాం.. ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించుకుంటాం అన్న మెసేజ్‌ను పంపాలన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. టీడీపీ సీనియర్‌నాయకులు కృష్ణమూర్తి, మంజునాథ్, నారాయణప్ప, నరసింహమూర్తిలు, వీరి వెంట జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్‌కుమారస్వామి, శ్రీనివాస్, శివకుమార్, శ్రీరామ్, తిప్పేస్వామి, రాజన్న, బుజ్జి, రాజ్‌గోపాల్, షౌకతలి, నందీష్, నాగరాజు, వికాస్, రంగా తదితరులు ఉన్నారు.

## టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిను గెలిపించండి


ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

ఉరవకొండ, మార్చి 6 ప్రభాత వార్త : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి టీడీపీ బలపర్చిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికు మోదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీడీపీ నాయకులు కోరారు. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు సోమవారం మండల పరిధిలోని లత్తవరం తండా, నింబగల్లు గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ మీ ఓటు ఈ నిరంకుశ ప్రభుత్వానికి చెంపపెట్టులా ఉండి వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపునకు నాంది పలుకాలని కోరారు. లత్తవరం తండాలో జరిగిన ప్రచారంలో టీడీపీ అనంతపురం పార్లమెంటు ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి యం.శంకర్‌నాయక్, సీనియర్ నాయకులు ఆర్.సుంకేనాయక్, ఆర్.నారాయణస్వామి, తులసినాయక్, యం.సుధాకర్, సంతోష్ నాయక్, శ్రీరాములు, నరేష్, రామాంజినేయులు పాల్గొనగా నింబగల్లులో జరిగిన ప్రచారంలో నాయకులు కొంకా సిద్దప్ప, నేలపాటి రాంబాబు, బి.యం.శివకుమార్, గడిపూటి చంద్రశేఖర్, నేలపాటి నూతన్‌రామ్, కలవకూరి వెంకటేష్, బి.సురేష్, కె.అశోక్, కాళ్ల ప్రసాద్, గోవిందు పాల్గొన్నారు.

## గుత్తికి చేరిన త్రిచక్ర సైకిల్‌యాత్ర


గుత్తికి సైకిల్ యాత్ర చేరిన దృశ్యం

గుత్తి, మార్చి 6 ప్రభాతవార్త : రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వాలని, రైల్వేజోన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఓ దివ్యాంగుడు చేపట్టిన త్రిచక్ర సైకిల్‌యాత్ర సోమవారం గుత్తికి చేరింది. శ్రీకాకుళం జిల్లా కంచిలి మండలం బోరుగాం గ్రామానికి చెందిన ప్రసాద్ అనే దివ్యాంగుడు 2018 నుండి ఈ యాత్ర చేపట్టాడు. శరీరం సహకరించనప్పటికి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఆయన చేపట్టిన యాత్రను పలువురు అభినందించారు.

## ఎంఎల్‌సి ఎన్నికలకై పోలింగ్ బూతుల తనిఖీ


పోలింగ్‌బూతును పరిశీలిస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 6 ప్రభాత వార్త : పశ్చిమరాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో సోమవారం అధికారుల బృందం పోలింగ్‌బూతులను తనిఖీ చేసింది. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మోడల్‌స్కూల్‌లో మూడు పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓటర్లకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పన, భద్రత అంశాలను తహశీల్దార్ మహబూబ్‌బాష, మున్సిపల్ కమీషనర్ శరత్‌చంద్ర, సిఐ వెంకటరామిరెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సంబంధితఅధికారులు పాల్గొన్నారు.

## సాయినామస్మరణం...గిరి ప్రదక్షిణోత్సవం...


గిరి ప్రదక్షిణ దృశ్యం

పుట్టపర్తి, మార్చి06, ప్రభాతవార్త : సాయినామ స్మరణతో శ్రీసత్యసాయి గిరి ప్రదక్షిణోత్సవం కన్నుల పండువగా సాగింది. సోమవారం పండు వెన్నెల పున్నమిలో ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తిసాయినామ స్మరణతో మారుమ్రోగింది. కదిరివన్నవిం వేళ భగవాన్‌సత్యసాయిబాబా, శ్రీలక్ష్మి నరసింహస్వామిల అనుగ్రహాన్ని కాంక్షిస్తూ పెద్ద ఎత్తున భక్తులు ఈ గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. సాయంత్రం ప్రశాంతి నిలయం గేట్ వద్ద రథంపై బాబా చిత్రపటాన్ని ఉంచి భక్తిగేయాలు, భజనలతో పురవీధుల గుండా రథాన్ని లాగుతూ, దేశవిదేశీ భక్తులు విద్యాగిరి, కలెక్టర్ కార్యాలయం, గోకులం, గణేష్‌సర్కిల్, ప్రశాంతి పెట్రోల్‌స్టేషన్, కమ్మవారిపల్లి చింతతోపు, పెద్దబజార్, శివాలయం వీధి, హనుమాన్‌సర్కిల్, గోపురం గేట్ మీదుగా తిరిగి ప్రశాంతి నిలయంకు ఏడు కిలోమీటర్లమేర ఎద్దుల కొండ గిరులను ప్రదక్షిణ చేసి మహామంగళహారతితో ఉత్సవాన్ని ముగించారు.

## వివాహిత మహిళ ఆత్మహత్య

**-మానసిక రుగ్మతే కారణమన్న పోలీసులు**


ఆత్మహత్య చేసుకున్న బండి దీప (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ, మార్చి 6 ప్రభాతవార్త : పట్టణానికి చెందిన బండి దీప (40) అనే వివాహిత మహిళ సూపర్‌వాస్మల్ 33 హేర్ ఆయిల్ తాగి ఆత్మహత్య చేసుకొందని పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే...10వ వార్డు ప్రాంతంలో నివాసముండే దీప సోమవారం ఉదయం 10 గంటల సమయంలో తన నివాసానికి సమీపంలోని జనరల్ స్టోర్ నుండి సూపర్‌వాస్మల్ 33 హేర్ ఆయిల్‌ను కొనగోలుచేసి ఇంటికి వచ్చి తాగిందన్నారు. కొద్ది సేపటికి కొడుకు ఇంటికి రాగా తాను మందు తాగానని తనకు బ్రతకాలని లేదని చెప్పగా అతను తండ్రికి సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు. భర్త ఇంటికి వచ్చి దీపను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందిందన్నారు. దీపకు మధుసూదన్‌తో 23 సంవత్సరాల క్రితం వివాహంకాగా వారికి కొడుకు, కూతురు సంతానమని గత 10 సంవత్సరాలుగా దీప మానసిక రుగ్మతతో ఇబ్బంది పడుతోందని కుటుంబ సభ్యులు పిర్యాదులో పేర్కొన్నారని వివరించారు. మంగళవారం అనంతపురంలో మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు వివరించారు.

## యోగివేమన విగ్రహానికి వైబి.హళ్ళి వైఎస్.జనార్ధన్‌రెడ్డి 1లక్ష 40వేలు విరాళం


విరాళం అందిస్తున్న వైబి.హళ్ళి వైఎస్.జనార్ధన్‌రెడ్డి

మడకశిర మార్చి 06 ప్రభాతవార్త; పట్టణంలోని ఆదిరెడ్డిపాళ్యంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న విశ్వకవి ప్రజాకవి అయిన యోగివేమన విగ్రహానికి వైబి.హళ్ళి వైఎస్.జనార్ధన్‌రెడ్డి రూపాయలు 1లక్ష 40వేలు విరాళాన్ని సోమవారం రెడ్డి సంఘం నాయకులకు అందించారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం నాయకులు వైబి.హళ్ళి వైఎస్.జనార్ధన్‌రెడ్డిని శాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యులు జే.నాగభూషణరెడ్డి, నియోజకవర్గ నాయకులు రెడ్డి మోబైల్స్ బాలకృష్ణారెడ్డి, యువజన విభాగం నాయకులు జి.నరేష్‌రెడ్డి, మణికంఠరెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదవాలి

**-ప్రతి ఒక్కరిలో పోటీతత్వం పెరగాలి**


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

గోరంట్ల, మార్చి 6 ప్రభాతవార్త : ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో చదువును అభ్యసించి ఒక లక్ష్యాన్ని ఎంచుకోవాలని క్రియేటర్ తెలిపారు. సోమవారం గోరంట్ల సిఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పట్టణంలోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో యువత భవిత వ్యక్తిత్వ వికాసం శిక్షణ నిర్వాహకుడు క్రియేటర్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో క్రియేటర్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎవరు ఎలాంటి అపోహలు భయానికి గురికాకుండా ధైర్యంగా చదవాలన్నారు. ప్రతి ఒక్కరిలో పోటీతత్వం పెరగాలన్నారు. సినిమాలు, సెల్‌ఫోన్లకు బానిసకాకుండా కేవలం చదువుపై ధ్యాస వుంచాలని, మదర్‌థెరిసా, ఝాన్సీరాణి, అబ్దుల్‌కలాం వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఒక లక్ష్యంతో చదివితే సులువుగా వుంటుందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి తల్లిదండ్రులకు, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంకు వద్ద బైటాయించి రైతుల ఆందోళన


బ్యాంకు వద్ద బైటాయించిన రైతులు, ఖాతాదారులు

విడపనకల్లు, మార్చి 6 ప్రభాతవార్త : నేటి ప్రపంచంలో బ్యాంకులు ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా పరిగణించబడుతున్నాయి. వ్యక్తులు, వ్యాపారులు మరియు ప్రభుత్వానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాయి. అయితే ఇటీవల విడపనకల్లు కెనరా బ్యాంకు మేనేజర్ వీరకిషోర్ రైతులు, ఖాతాదారులతో అనుచితంగా వ్యవహరిస్తున్నాడంటూ సోమవారం రైతులు మరియు ఖాతాదారులు బ్యాంకు ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక బ్యాంకు బ్రాంచ్‌లోరుణం పొందిన రుణ గ్రహీతలకు జామీను దారులుగా వున్న వారి ఖాతాలు తరుచుగా ఫ్రీజ్ చేయడం, వారి ఖాతాలు హోల్డ్‌లో వుంచడం వంటివి చేస్తూ నగదు ఉపసంహరణకు సంబంధించి నిబంధనలు పెడుతూ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని రైతులు, ఖాతాదారులు వాపోతున్నారు. బ్యాంకులో ఏదైనా రుణాల గురించి ఆరా తీసేందుకు వెళ్లిన బ్యాంకు మేనేజర్ కించపరిచే పదజాలంతో వినియోగదారుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. రైతులకు సమాచారం ఇవ్వకుండా వారి ఖాతాల్లో వున్న సొమ్మును ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో రైతులకు తెలియకుండా తెరుస్తున్నారన్నారు. ఎఫ్‌డి చేసిన బాండ్లను సైతం రైతులకు ఇవ్వకుండా మభ్యపెడుతూ బ్యాంకు మేనేజర్ మోసం చేస్తున్నారన్నారు. ఎవరైతే జామీను వేస్తారో ఆ వ్యక్తి నుండే మొత్తం డబ్బు వసూలు చేసి బ్యాంకులో కట్టించారని, లేదంటే మీకు మూడు లక్షలు, ఐదు లక్షలు మైనస్ బ్యాలెన్స్ మెసేజ్‌లు పెట్టడం అకౌంట్లు హోల్డ్ చేయడం జరుగుతోందని ఆందోళన చేశారు. అప్పు చెల్లించకుంటే బ్యాంకులో అడుగు పెట్టకండి అని మేనేజర్ అనడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాతాదారులకు స్లిప్పులు ఇవ్వాలన్నా ఎన్నో కండీషన్లు పెడుతున్నారని వారు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం


కొనుగోలు కేంద్రం ప్రారంభించిన దృశ్యం

విడపనకల్లు, మార్చి 6 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని స్థానిక సొసైటీ గోదాము నందు సోమవారం పప్పుశనగ కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ బ్రహ్మయ్య, మండల ఎంపిపి కరణం పుష్పవతి, వ్యవసాయాధికారి పెన్నయ్య, సొసైటీ చైర్మన్ శ్రీరాములు ప్రారంభించారు. వ్యవసాయాధికారి పెన్నయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం మండల కేంద్రంలో పప్పుశనగ కొనుగోలు కేంద్రం, మండలపరిధిలోని పాల్తూరుగ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. క్వింటాలు పప్పుశనగ ధర 5335 రూపాయలు, క్వింటా జొన్నలు ధర 2990 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరగా నిర్ణయించిందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రైతులకు ఎలాంటి సందేహాలున్నా వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ఉత్సాహంగా ఇరుసు, రాతిగుండు ఎత్తు పోటీలు



రాతిగుండు ఎత్తుతున్న దృశ్యం

**యాడికి, మార్చి 6 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో వెలసిన శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలో ఇరుసు, రాతిగుండు ఎత్తు పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామీణ క్రీడలైన ఇరుసు, రాతిగుండు ఎత్తు పోటీలను అనంతపురం ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిల సహకారంతో సోమవారం కన్వీనర్ బొంబాయి రమేష్, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్‌ల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయం ప్రాంగణంలో ఈ పోటీలను నిర్వహించారు. ఇరుసు పోటీల్లో గెలుపొందిన మొదటి బహుమతి విజేత వంకరాజు కాలవ సురేష్‌కు 10 వేల రూపాయలను దాత ఎంపిటిసి రామాంజనమ్మ, 4వవార్డు సభ్యులు గుంత తిరుపతి బొంబాయి రమేష్‌నాయుడు, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్ చేతుల మీదుగా అందచేశారు. రెండవ బహుమతి విజేత అగ్రహారం రాజుకు దాత వార్డు మెంబర్ మేకల రామచంద్ర 5 వేల రూపాయలు, మూడవ బహుమతి అప్రాచెరువు పోతులయ్యకు దాత గుర్రాల రామకృష్ణ 3 వేల రూపాయలు, నాల్గవ బహుమతి మొలకతాళ్ల రాఘవేంద్రకు 2 వేల రూపాయలను అందచేశారు. అదేవిధంగా రాతిగుండు ఎత్తు పోటీలో గెలుపొందిన తెలంగాణకు చెందిన లాల్‌బాషాకు ఓగేటి సూర్యనారాయణ 10 వేల రూపాయలను అందచేశారు. రెండవ బహుమతి గోసాన్‌పల్లి అర్జున్‌కు 5 వేల రూపాయలను వైసిపి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పఠాన్‌ఫరూక్ అందచేశారు. మూడవ బహుమతి మాధవరం రాజశేఖర్‌కు భద్రావతి కాఫీ వర్క్స్ వారు 3 వేలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీచైర్మన్ బొంబాయి రామిరెడ్డి, ఎంపిటిసిలు వెంకటనాయుడు, అవుకు నాగరాజు, రామ్మోహన్, ఆలయ కమిటీ సభ్యులు పొంతల కిష్టయ్య, బాలపెద్దయ్య, గుర్రాల రామకృష్ణ, గుర్రాల కంబగిరిస్వామి, గుర్రాల శివయ్య, గజ్జి రాముడు, చిట్టెంరెడ్డి బాలిరెడ్డి, కోట చౌదరి, దూద్‌వలి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**యల్లనూరు, మార్చి 6 ప్రభాతవార్త**



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న దృశ్యం

ఈ నెల 13వతేదీ జరగబోయే ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సోమవారం జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కడ ఎలాంటి ఇబ్బందులు ఏర్పడ కుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో గదుల్లో ఫర్నీచర్, లైటింగ్ వైబ్ క్యాస్టింగ్‌తో పాటు సిబ్బందికి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఒ కొండన్న, ఇఒఆర్‌డి విజయశేఖర్‌నాయుడు, సీనియర్ అసిస్టెంట్ వాసుదేవరావు, ఎంఇఒ చంద్రశేఖర్, జెఇ నరేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

## జోరుగా జె.సి ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న జె.సి

**తాడిపత్రిఅర్బన్, మార్చి 6 ప్రభాతవార్త**

ఎంఎల్‌సి ఎన్నికల తేదీ దగ్గర పడేకొద్దీ ప్రచారం జోరు పెరుగుతోంది. సోమవారం మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పట్టణంలోని వడ్లపాలెం, కెవిరెడ్డినగర్, శాస్త్రినగర్, మెయిన్‌బజార్, సిబి రోడ్డు, రెడ్డివారిపాలెం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. గ్రాడ్యుయేట్ ఓటర్లతో జె.సి మాట్లాడుతూ ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతను తెలియచేస్తూ ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రాన్ని బాగుపరచాల్సిన బాధ్యత విద్యావంతులైన యువతపైనే వుందని ఆయన వారికి తెలియచేశారు. అంతేకాకుండా రాష్ట్రంలో మార్పు అన్నది అనివార్యమైందని అది మీ ద్వారానే మొదలవ్వాలని ఆయన సూచించారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. పట్టణంలో వీధి వీధి తిరుగుతూ ప్రజలను పలుకరిస్తూ ఓటర్లతో ప్రత్యేకంగా విషయాలను విషదీకరిస్తూ వినూత్నంగా జె.సి ప్రచారం సాగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి అయూబ్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అబ్దుల్‌రజాక్, కౌన్సిలర్లు, నియోజకవర్గం ఐటిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి అభ్యర్థులను గెలిపించండి



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**పెద్దవడుగూరు, మార్చి 6 ప్రభాతవార్త**

పశ్చిమరాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పోతుల నాగరాజులను గెలిపించాలని కోరుతూ సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి వెంకటరాముడుయాదవ్ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులతో కలిసి పెద్దవడుగూరు మండల కేంద్రంలో సోమవారం ఇంటింటికి వెళ్లి పట్టభద్రులు, ఉపాధ్యాయులకు కరపత్రాలు పంపిణీ చేసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. వీరిని గెలిపిస్తే నిరుద్యోగులు, ఉద్యోగుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి పోరాడుతారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నారాయణ, ఎఐటియుసి మండల కార్యదర్శి హుస్సేన్‌పీరా, సిపిఐ నాయకులు కొండపల్లి ఆదినారాయణ, వెంకటరాముడు, రంగనాయకులు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

**అగళి, మార్చి 6 ప్రభాతవార్త**

అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ మంజువాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది వివరాలను డాక్టర్ గాయత్రిని అడిగి తెలుసుకున్నారు. ఇమ్యునైజేషన్, ఆసుపత్రిలో ప్రసవాలు, వాటిని గురించి వివరించారు. సిబ్బంది వేలకు హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి తెలిపారు. వీరి వెంట ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## విశేష అలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

**తాడిపత్రిఅర్బన్, మార్చి 6 ప్రభాతవార్త**



శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని, శ్రీరాజరాజేశ్వరి దేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం

పట్టణంలోని పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఉదయం స్వామి వారికి అర్చకులు మహేష్ శర్మ, రవిశర్మ, గంగాధర్ శర్మలు అభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రీరాజ రాజేశ్వరిదేవి అమ్మవారికి అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు



కబడ్డీ ఆడుతున్న దృశ్యం



బహుమతులు అందచేస్తున్న దృశ్యం

**యాడికి, మార్చి 6 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో వెలసిన శ్రీశివలక్ష్మిచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భావంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు సోమవారం ముగిశాయి. మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, ఆలయ ధర్మకర్త బొంబాయి రామిరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలో దాదాపు 40 జట్లు పోటీపడ్డాయి. ఇందులో గెలుపొందిన మొదటి విజేత ప్యాపిలి జట్టుకు 40 వేల రూపాయలను దాత వేములపాడు ఎస్‌కె మహమ్మద్‌బాష అందచేశారు. రెండవ బహుమతిని కేశవరాయునిపేట జట్టుకు దాత ఉడుముల హరికృష్ణ, హరిప్రసాద్‌లు 30 వేల రూపాయలను అందచేశారు. మూడవ బహుమతి వివేకానంద అనంతపురం జట్టుకు దాత కోటి రమేష్ (బేల్దారి మేస్త్రీ) 20 వేల రూపాయలను అందచేశారు. నాల్గవ బహుమతి సేలం తమిళనాడు జట్టుకు దాత ఎంపిటిసి కోటి వెంకటరాముడు 10 వేల రూపాయలను అందచేశారు. కబడ్డీ పోటీలు సజావుగా జరగడానికి సహకరించిన ప్రసాద్, సతీష్‌కుమార్‌రెడ్డి, సందీప్, మణిశంకర్, హరి, శాలీము, తదితరులకు బొంబాయి రమేష్‌నాయుడు చేతుల మీదుగా జ్ఞాపికలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు కాసా చంద్రమోహన్ ఎంపిటిసిలు బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొద్దుమర్రి రామమోహన్, మండల ప్రధాన కార్యదర్శి కోట చౌదరి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థిని గెలిపించండి

**యల్లనూరు, మార్చి 6 ప్రభాతవార్త**



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల తేదేపా ఎంఎల్‌సి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిడిపి నాయకులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని వాసాపురం, బుక్కాపురం, కొడవండ్లపల్లి, చింతకాయమంద, సింగవరం, కొత్తపల్లి, దంతలపల్లి, కల్లూరు గ్రామాల్లో టిడిపి నాయకులు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌నాయుడు, టిడిపి నాయకులు దొడ్లో రామాంజినేయులు, రామకృష్ణారెడ్డి, మోహన్‌నాయుడు, భార్గవరాముడు, ప్రభాకర్‌నాయుడు, శరత్‌నాయుడు, వీరభూషణ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థులను గెలిపించండి

**తాడిపత్రిఅర్బన్, మార్చి 6 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న పైలా నరసింహయ్య

ఈ నెల 13న జరిగే ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థులను గెలిపించాలని వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియమించిన ఎంఎల్‌సి అభ్యర్థులకు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సేవలు

**యాడికి, మార్చి 6 ప్రభాతవార్త**



అంతిమయాత్రలు నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దపప్పూరు మండలం నరసాపురం గ్రామానికి చెందిన వెన్నపూస శివారెడ్డి శనివారం రాత్రి మృతి చెందడంతో ఆదివారం ఉదయం సమాచారం అందుకున్న యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు వెళ్లి వెన్నపూస శివారెడ్డి అంత్యక్రియలు నిర్వహించారు. అదేవిధంగా యాడికి మండల కేంద్రంలోని బుగ్గ రోడ్డు, ఓశాంతినగర్‌లో వేల్పుల రామచంద్ర భార్య ఆదిలక్ష్మి అనారోగ్యంతో అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందడం జరిగింది. రామచంద్రకు కుమారులు లేకపోవడంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు ఆ నలుగురి పాత్ర పోషించి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ అధ్యక్షులు బండారు బాలకృష్ణ, ఆలూరు చంద్రశేఖర్‌రెడ్డి, సిద్దవటం తిరుమలరెడ్డి, చింతా నరసింహ, బడిగించల వేణు, సాయివరపు నాగరాజు, మెలికట చెన్నయ్య, కాంతమ్మ, గాంధీజీ స్కూల్ రామమోహన్, జొన్నల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమయాన్ని వృధా చేయకుండా చదువుకోవాలి

**యల్లనూరు, మార్చి 6 ప్రభాతవార్త**

విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా బాగా చదువుకోవాలని తిమ్మంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వివేకానందరెడ్డి, కవితలు తెలియచేశారు. అనంత సంకల్పం - పదవతరగతి నైట్ విజన్ (రాత్రి పర్యవేక్షణ)లో భాగంగా వారు ఆదివారం రాత్రి మండలంలోని గొద్దుమర్రి గ్రామంలోని 10వ తరగతి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి విద్యార్థులు ఎలా చదువుతున్నారని పరిశీలించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు విద్యార్థులపై తీసుకోవాల్సిన శ్రద్ధ, పరీక్షలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎ౦ుా వివరించారు.



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

## అధైర్యపడకండి అండగా ఉంటాం : ఎమ్మెల్యే దుద్దుకుంట



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట

**ఓబుళదేవరచెరువు, మార్చి 6, ప్రభాతవార్త**

అధైర్యపడకండి అండగా ఉంటాం అని అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబానికి పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి భరోసా ఇచ్చారు. మండలంలోని ఇనగళూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు నాగిరెడ్డి కుమారుడు గంగిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సోమవారం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. తాను ఎల్లవేలలా అందుబాటులో ఉంటానని ఎటువంటి కష్టం వచ్చిన తనకు తెలియచేయాలని మీ కష్టాల్లో పాలుపంచుకుంటానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఓడిసి టౌన్, రూరల్ కన్వీనర్లు క్రిష్టారెడ్డి, రాజునాయుడు, సర్పంచ్‌లు చిట్వేల్ బాబాఫక్రుద్దీన్, జగన్‌మోహన్‌చౌదరి, ఓడిసి సింగిల్ విండో చైర్మెన్ రామసుబ్బారెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మెన్ లక్ష్మిరెడ్డి, వైసిపి నాయకులు తుమ్మల షామీర్, సుధాకర్‌రెడ్డి, చిన్నప్పయ్య , భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి కటాక్ష ప్రాప్తి రస్తు

**- విజ్ఞాన్ కళాశాలలో ఘనంగా సరస్వతి పూజ నిర్వహించిన ఇంటర్ విద్యార్థులు**

**ఓబుళదేవరచెరువు, మార్చి 6, ప్రభాతవార్త**



సరస్వతీ పూజలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

మండల కేంద్రంలోని విజ్ఞాన్ కళాశాలలో సోమవారం కళాశాల కరస్పాండెంట్ బాబ్‌జాన్ ఆధ్వర్యంలో సరస్వతి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సరస్వతిదేవి వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు గణపతికి పూజలు అనంతరం సరస్వతిదేవికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ బాబ్‌జాన్ విద్యార్థులు మంచి మార్కులు ఉత్తీర్ణత సాధించి ఉజ్వల భవిష్యత్తుకు చేరుకోవాలని ఆ సరస్వతి కరుణా కటాక్షములు ఎల్లవేళలా మీపై ఉండాలని దీవించారు. సరస్వతీదేవి పూజతో కళాశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని ఆశీర్వదించండి

**- టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోము**

**ఓబుళదేవరచెరువు, మార్చి 6, ప్రభాతవార్త**



ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

పశ్చిమ రాయలసీమ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని ఆశీర్వదించాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ విస్తృత ప్రచారం నిర్వహించారు. సోమవారం తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దపోతు రవీంద్ర నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రామాంజినేయులు, టిడిపి నాయకులు శివారెడ్డితో కలసి మండల కేంద్రం లోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పట్టభద్రులను, ఉపాధ్యాయులను కలిసి భూమిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

**కొండకమర్లలో :** హిందూపురం పార్లమెంటరీ తెలుగురైతు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహ్మద్, జిల్లా టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బడిశం రామాంజినేయులు, పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి జయచంద్రారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు శంకర్, తెలుగు యువత నాయకులు గండికోట భాస్కర్, తెలుగుయువత కొండే ఈశ్వరయ్య, మైనార్టీ కార్యదర్శి గండికోట ఇర్షాద్, చంద్రశేఖర్‌రెడ్డి, పందిపోటు శంకరలు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

## హోలీ పండుగకు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే

**తలుపుల,మార్చి06,ప్రభాతవార్త:**



నగదును అందచేస్తున్న దృశ్యం

మండలపరిదిలోని దేవలానాయక్ తాండా వాసులకు కదిరి శాసన సభ్యులు పి.వి.సిద్దారెడ్డి హోలీ పండుగకు రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ మొత్తాన్ని గ్రామ ప్రజలకు ఎంపిపి మహమ్మద్ రఫినాయక్, తలుపుల మాజీ సర్పంచ్ ఫయాజ్ అహమ్మద్ చేతుల మీదుగా అందచేశారు. ఆర్థిక సహాయం చేసినందుకు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియచేశారు.

## చదువుల కోసం ఆర్థిక సహాయం చేసిన 'పూల'

**తలుపుల,మార్చి06,ప్రభాతవార్త:**



సాయికుమార్‌కు ఆర్థిక సహాయాన్ని అందచేస్తున్న 'పూల'

మండలపరిదిలోని పెద్దన్నవారిపల్లి గ్రామానికి చెందిన సాయికుమార్‌కు రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులురెడ్డి ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం చేశారు. పేద కుటుంభమైన సాయి కుమార్ పై చదువులు వెళ్ళటానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండటంతో శ్రీనివాసులురెడ్డిని ఆర్థిక సహాయం కోరగా వెంటనే స్పందించి రూ.30వేలు సహాయం చేశారు. అంతేకాక అదే పంచాయితీలోని దేవళానాయక్ తాండా వాసులకు హోలీ పండుగ జరుపుకోవడానికి రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓగా వరలక్ష్మి

**ఓబుళదేవరచెరువు, మార్చి 6, ప్రభాతవార్త**



వరలక్ష్మి

ఓడిసి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓగా వరలక్ష్మి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ పోలప్పను కలిసి ఆమె రిపోర్టు చేశారు. ఈమె కదిరి పడమర ప్రాజెక్టులో పనిచేస్తూ ఓడీచెరువుకు బదిలీపై వచ్చారు. ఓడీచెరువు, నల్లమాడ, అమడగూరు మండలాలను కలుపుతూ కొత్తగా ఏర్పడ్డ ఓడిసి ఐసిడిఎస్ ప్రాజెక్టుకు తొలి సిడిపిఓగా వరలక్ష్మిని ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ జయమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు సిడిపిఓ శుభాకాంక్షలు తెలియచేశారు.

## జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యుడిగా జౌళి బాబా

**ఓబుళదేవరచెరువు, మార్చి 6, ప్రభాతవార్త**



జౌళి బాబా

శ్రీ సత్యసాయి జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యుడిగా ఓడీచెరువుకు చెందిన ప్రముఖ వైసిపి నాయకుడు జౌళి బాబాఫక్రొద్దీన్ ఎంపికయ్యారు. వక్ఫ్ బోర్డు కమిటీ సభ్యుడిగా జౌళి బాబాను ఎంపిక చేసినట్లు సోమవారం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జౌళి బాబా మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి, నాయకులకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాన్నారు. జౌళి బాబా ఎంపిక పట్ల పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియచేశారు.

## సీతారామ ఆలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



సీతారామ ఆలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**కదిరి, మార్చి 6 ప్రభాతవార్త**

కదిరి మండలంలోని కుమ్మరవాండ్లపల్లి పంచాయితీ పరిధిలోని గంగన్నవారి పల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ దేవస్థానాన్ని గురువారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పి.వి.సిద్దారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సీతారామ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణానికి రూ.50వేలు ఎమ్మెల్యే అందజేసి నిర్మాణానికి తోడ్పడినందుకు ఆయన పేరిట ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తోట అమర్‌నాథ్‌రెడ్డి సర్పంచు మణికంఠా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా తీసుకోండి



ఓటర్లకు సూచిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

**అమడగూరు, మార్చి 6 ప్రభాతవార్త**

పశ్చిమరాయలసీమ పట్టభద్రుల వైకాపా ఎంఎల్‌సి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుపే లక్ష్యంగా తీసుకోవాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అమడగూరు, చిన్నగానపల్లి, ఆకులువారిపల్లి పంచాయతీలను సందర్శించి ఆయా సచివాలయాల్లోని ఓటర్లను వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓటు వేసి గెపించాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ మెడికల్‌స్టోర్ సూరిరెడ్డి, ఎంపిపి ప్రసాద్‌రెడ్డి, జెడ్‌పిటిసి కవితాశంకర్‌రెడ్డి, వడ్డెర సంఘం రాష్ట్ర డైరెక్టర్ ఉమారాజు, మార్కెట్‌యార్డువైస్‌చైర్మన్ నక్కల చిన్నప్ప, సహకారబ్యాంకు అధ్యక్షులు బొమ్మిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, ఒట్టుస్వామి, మాజీ కన్వీనర్ శేషురెడ్డి, సర్పంచులు రంగారెడ్డి, ఆదినారాయణ, సురేంద్రరెడ్డి, శంకర్, శ్రీధర్‌రెడ్డి, షబ్బీర్, మోహనరెడ్డి, నరసింహులు, ఎంపిటిసి సురేంద్రరెడ్డి, పెద్దప్పయ్య, నారాయణ, సచివాలయం కన్వీనర్ జయప్ప, కో ఆప్షన్ మెంబర్ ఖాజాపీర్, మాధవరెడ్డి, హరినాథ్‌రెడ్డి, జెసిబి నరసింహారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, తబ్రేజ్, డీలర్ ఉత్తప్ప, తదితరులు పాల్గొన్నారు.

## అందరూ సంతోషంగా హోలి జరుపుకోవాలి

**-గడ్డం రాజగోపాల్**

**ముదిగుబ్బ, మార్చి 6 ప్రభాతవార్త**



హోలి సందర్భంగా గొర్రెల పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రతి ఏటా ఘనంగా జరుపుకునే హోలి పండుగను ఈ ఏడాది కూడా నిరుపేదలు ఘనంగా జరుపుకోవాలని హోలి పండుగను పురస్కరించుకుని దాదాపు వంద గొర్రెలను ధర్మవరం సామాజికవేత్త గడ్డం రాజగోపాల్ పంపిణీ చేశారు. అంతేకాకుండా గత కొన్నేళ్ల నుండి సామాజికవేత్తగా ఎన్నో కార్యక్రమాలు చేసి నిరుపేదలకు ఆర్థిక సాయం అందచేస్తూ ఆపన్నహస్తం అందిస్తున్నారు. ఇప్పటికే నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్గం వ్యాప్తంగా నిరుపేద కుటుంబాలకు, ఇంటి పెద్ద చనిపోయిన కుటుంబాలకు, నిరుపేదల పెళ్లిళ్ల కోసం ఎంతో మందికి సాయం చేస్తూ అందరివాడిగా నిలిచాడు. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది కూడా హోలి పండుగ సందర్భంగా మండల వ్యాప్తంగా దాదాపు 28 తాండాలకు ఒక్కొక్క తాండాకు మూడు నాలుగు చొప్పున వంద గొర్రెలను సోమవారం మొలకవేముల క్రాస్‌లో సిరి-1 సిటీలోని తన నివాస గృహంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గడ్డం రాజగోపాల్‌కు అక్కడికి వచ్చేసిన గిరిజనులు పెద్దఎత్తున స్వాగతం పలికి ఆయనను అభినందించారు. గిరిజనులు నృత్యాలు చేస్తూ ఆయనకు కృతజ్ఞతాభావంతో రాజగోపాల్‌ను అభినందించారు. ముమ్ముందు తనవంతుసాయంగా ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా ఒక సామాజికవేత్తగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు వందల సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## బిజెపిలోకి చేరిన టిడిపి నాయకులు

**కదిరి టౌన్, మార్చి 6 ప్రభాతవార్త**



బిజెపిలోకి చేరుతున్న టిడిపి నాయకులు

కదిరి నియోజకవర్గ పరిధిలోని ఎన్‌పి కుంట బిజెపి మండల అధ్యక్షులు రామ్మోహన్ ఆధ్వర్యంలో సోమవారం సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డి సమక్షంలో సోమరాజుకుంట గ్రామానికి చెందిన ఆరు కుటుంబాలు బిజెపిలో చేరారు. వీరిని స్థానిక బిజెపి పట్టణ కార్యాలయంలో వజ్రవారికి బిజెపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉత్తంరెడ్డి, బిజెపి నాయకులు సుదర్శన్, బిజెపి పట్టణ అధ్యక్షులు నందిశెట్టి బాబు, అశోక్, కుమార్‌నాయుడు, రెడ్డెప్ప, రమణ, ఆంజినేయులు, నాగార్జునలు పాల్గొన్నారు.

## అబాకస్‌లో హరీష్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**కదిరి టౌన్, మార్చి 6 ప్రభాతవార్త**



సర్టిఫికెట్లను చూపుతున్న విద్యార్థిని, విద్యార్థులు

కదిరి మండల పరిధిలోని ఎరుకుల వాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు అబాకస్, వేదిక్ గణిత పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ తెలిపారు. అనంతపురంజిల్లా కేంద్రంలోని నవత పాఠశాలలో విశ్వం ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో మొదటి బహుమతి, మూడవ బహుమతి సాధించినట్లు వారు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రసాద్‌రావు, అంజలిని సోమవారం అభినందనలు తెలియజేసి విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

## ఆలయం హుండీ లెక్కింపు

**యల్లనూరు, మార్చి 6 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీవేంకటరమణస్వామి ఆలయం హుండీని సోమవారం ఇఒ శోభారాణి ఆధ్వర్యంలో లెక్కించారు. 3 సంవత్సరాలకు సంబంధించి 74,039 రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. ఈ కార్య క్రమంలో అర్చకులు విజయ్‌స్వామి, ఆలయ పెద్దలు నాగేంద్ర, మూర్తి, కిట్ట, రమణ, గ్రామస్తులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఇఒ శోభారాణి

